## బీసీ కార్పొరేషన్ లోన్ల దరఖాస్తు గడువును జూలై 10 వరకు పెంచాలి

- సిపిఎం డిమాండ్

వలిగొండ, జూన్ 17(తీన్మార్ న్యూస్) :



ప్రభుత్వం బీసీ కులాల్లో ఉన్న ఎంబీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కింద లోన్లు మంజూరు చేయడానికి ఇచ్చిన ఈనెల జూన్ 20వ తేదీ నుండి జూన్ 10 వరకు గడువును పొడిగించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల్లో ఉన్న ఎంబీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సహకారం కింద ఇస్తామని ప్రకటించి గడువు తేదీని ఈనెల 20 వరకు మాత్రమే అవకాశం ఇచ్చిందని కానీ సుమారు వలిగొండ మండలంలో 6000 మంది కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోగా సర్వర్ ప్రాబ్లం ఉందని పేరుతో సర్టిఫికెట్లు వారి చేతికి అందడం లేదని దీనివల్ల దరఖాస్తుదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జూలై 10వ తేదీ వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సర్వర్ సమస్యను పరిష్కారం చేయాలని మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న రిసిప్ట్ ఆధారంగా లోన్ల అప్లికేషన్ కు అవకాశం కల్పించాలని కోరారు.

## బిసి రుణం దరఖాస్తు గడువు పొడిగించాలి

- జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కొండపర్తి బాలా చారి

వలిగొండ, జూన్ 17(తీన్మార్ న్యూస్):



తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించుటకు పెట్టిన దరఖాస్తు గడువు పొడిగించాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలా చారి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బీసీ కులస్తులకు షరతులు లేని ఆర్థిక సాయం అందించాలని , ఇప్పటికీ బీసీలు చాలా వరకు నష్టపోయారని లక్ష రూపాయల సాయమే కాకుండా, ఇతర పథకాలు అమలు చేసి బీసీ కులాలను ఆదుకోవాలని చెప్పి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా శనివారం రోజు నుండి గౌడ కులస్తులు మరియు పద్మశాలీలు కూడా ఈ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని పొందడానికి వారు కూడా అప్లై చేసుకోవచ్చునని తెలియజేశారు.

## గిరిజన ఉత్సవంలో భాగంగా దేవరకొండలో గిరిజనుల భారీ ర్యాలీ

- పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్ర కుమార్





దేవరకొండ, జూన్ 17(తీన్మార్ న్యూస్):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు దేవరకొండలో నిర్వహించిన గిరిజన ఉత్సవ ర్యాలీలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ పాల్గొని గిరిజన ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ గారి హాయంలోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని తండాలను గూడాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని మన తండాలో మన పరిపాలన ఆయనతోనే సాధ్యమైందని పల్లె ప్రగతి తో దండాలని కడిగిన ముత్యంల ఉన్నాయని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, దళిత బంధు లాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కూడా కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గం లో ఉన్న గిరిజనులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గొంగిడి ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం

రాజాపేట, జూన్ 17(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండల కేంద్రంలో గద్ద లక్ష్మి అనారోగ్యంతో మరణించారు. శనివారం బాధిత కుటుంబాన్ని గొంగిడి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సంధిలా భాస్కర్ గౌడ్, ఎర్ర గోగుల జస్వంత్, రేగు సిద్ధులు, కాకళ్ల ఉపేందర్, ఎర్ర గోగుల రాజు, కూర ఉప్పలయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేధావులకు, ఉద్యమకారులకు కేసీఆర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

- సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్):

ప్రొఫెసర్ హరగోపాల్ సార్, కాసిం సార్ లాంటి మేధావులు ఉద్యమకారుల పైన కెసిఆర్ అక్రమ కేసులు పెట్టించి, ఎత్తివేసినందుకు సంతోషం, అదేవిధంగా అక్రమ కేసులు పెట్టినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్లో నల్ల జెండాలతో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ ఎందరో మేధావులు, వామపక్ష ఉద్యమకారుల మద్దతుతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణకు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి నేడు ఆ మేధావులు, వామపక్ష ఉద్యమకారుల పైన ఉపా కేసులు పెట్టడం సిగ్గుచేటని అన్నారు. ఉపా కి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలను చూసి మేధావుల, ఉద్యమకారుల పైన అక్రమ కేసుల గురించి, కేసీఆర్ చేసిన తప్పు తెలుసుకొని ఉద్యమకారుల, మేధావుల పైన కేసులు ఎత్తివేసి మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. దానితోపాటు ముందుగా అక్రమ కేసులు బనాయించినందుకు ప్రో.హరగోపాల్, మేధావులకు, ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వస్తే నక్సలైట్ల పాలన తెస్తానని చెప్పిన కేసీఆర్ ఈరోజు నక్సలైట్ల పైన ఉద్యమకారుల పైన అక్రమ కేసులు పెట్టడం సిగ్గు చేటన్నారు. ఇదంతా మోడీని మెప్పించేందుకే అతని సూచన మేరకే జరుగుతుందని అన్నారు. ఉద్యమకారుల పోరాటాల వల్లనే తెలంగాణ వచ్చింది అన్న సంగతి మరిచిపోయి, తెలంగాణ ద్రోహులను తన పక్కన చేర్చుకొని బిజెపి ఏజెంట్ గా మారి ప్రజల కోసం పోరాడే వాళ్ళ మీద ఉపాకేసులు కేసులు, పిడి యాక్టులు పెడుతున్నారు లేదా పెడతానని బెదిరిస్తున్నారు అని అన్నారు. అందులో భాగమే సూర్యాపేటలో మా పార్టీ ఆధ్వర్యంలో పేదలకు గుడిలు వేస్తె పార్టీ నాయకుల పైనా పీడీ యాక్ట్ పెడతామని పోలీసులు బెదిరిస్తున్నారని అన్నారు. ఇలాంటి కేసులకు ఉద్యమకారులు ఎవరు భయపడేవారు కాదని, అనునిత్యం ప్రజా సమస్యల మీద అవి పరిష్కారమయ్యే వరకు పోరాడుతూనే ఉంటారని, ఈ విషయం కెసిఆర్ మరియు వారి మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తుంచుకొని ఉద్యమకారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. లేనియెడల ఈ ఉద్యమకారులే మిమ్ముల గద్దె దింపి మీ అడ్రస్ లేకుండా గల్లంతు చేస్తారని అన్నారు. గతంలో ఉద్యమకారులతో పెట్టుకున్న వాళ్లంతా నేడు ఎక్కడున్నారో తెలుసుకోవాలని, ఇకనైనా ఉద్యమకారుల డిమాండ్లను నెరవేరుస్తూ ప్రజలకు ఏమి కావాలో అవి పాలకులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ గులాం హుస్సేన్, రామన్న, సింహాద్రి, వాజీద్, రమేష్, సైదులు, నగేష్, జయమ్మ, పద్మ, వీరబాబు, సందీప్, నవీన్, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య అన్నదానం

- బెజుగం వెంకటయ్య జ్ఞాపకార్థం అన్నదానం చేసిన కుటుంబ సభ్యులు

రాజాపేట, జూన్ 17(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండల కేంద్రం లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శనివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాజీ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, యాదగిరిగుట్ట సత్రం సభ్యులు బెజుగం వెంకటయ్య జ్ఞాపకార్థం భార్య రాధమ్మ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. 500 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజుగం శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, ఉప సర్పంచ్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజేశ్వర్, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, కోశాధికారి బెజుగం చంద్రశేఖర్, బెజుగం సత్యనారాయణ, పారుపల్లి సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, పులిగిల్ల శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు.



# వెంకిర్యాల చెరువు నుండి బొల్లెపల్లి కాల్వలోకి మూసి నీళ్లను వెంటనే విడుదల చేయాలి






- నీటిపారుదల శాఖ కార్యాలయం ముందు కాంగ్రెస్ నిరసన
- రైతులు వరి సాగు చేసుకునే సమయం ఆసన్నం
- నీళ్లను వెంటనే విడుదల చేయాలి
- పోత్నక్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీబీనగర్ భువనగిరి మండలాలకు సంబంధించిన రైతులు వరి నాట్లు వేసుకునే సమయం ఆసన్నమైనందున వెంకిర్యాల చెరువు నుండి బొల్లేపల్లి కాల్వలోకి మూసినీళ్లను విడుదల చేయకపోవడం వల్ల రాఘవపురం, బ్రాహ్మణపల్లి, బట్టుగూడెం, గుర్రాల దండి, పెద్ద పలువు చిన్న పలువు తండాలు, రామనిగుండ్ల తండా, అన్నంపట్ల, ముగ్ధంపల్లి, అనాజిపురం, బొమ్మాయిపల్లి నందనం మొదలగు గ్రామాలలో రైతులకు నీళ్ల లేక వరిసాగు చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ఏరువాక పండుగ చేసుకోకుండా వారికి నీళ్లను విడుదల చేయకపోవడం వల్ల బీబీనగర్ భువనగిరి మండలం సంబంధించిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, రైతులు వరి నారు పోసుకునే సమయం ఆసన్నమైన వెంకిర్యాల చెరువు నుండి మూసి నీళ్లులను బొల్లేపల్లి కాల్వలోకి విడుదల చేయకపోవడం వల్ల రైతులను ఆందోళన చెందుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు రావడంతో ప్రజలు ఆనంద ఉత్సవాలతో ఉన్నారని, మోసపురతమైన మాయ మాటలు చెబుతూ ఈ ప్రాంతం సంబంధించిన శాసన సభ్యులు అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు పబ్బం గడుపుతున్నారు. భువనగిరి బీబీనగర్ మండలాల్లో రైతులు హైదరాబాదు నుండి వస్తున్న మూసి నీళ్ల పైన ఆధారపడి వరి పంట పండిస్తుంటారు కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధించిన అధికారులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, వరి నాట్లు వేసుకునే సమయం వచ్చినా కూడా వెంకిర్యాల చెరువు నుండి నీళ్లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని వెంటనే మూసి నీళ్లను విడుదల చేయకపోతే ప్రజా ఉద్యమాలు చేపడతామని అన్నారు. కాలేశ్వరం నీళ్లులను మూసి నీళ్ల కాలువలోకి కాలేశ్వరం నీళ్లు వదులుతా కూడా ఈ ప్రాంత రైతులు వ్యర్థ నీళ్లతో కాకుండా కాలేశ్వరం గోదావరి నీళ్లతో పంటలు పండించుకుంటారని, కావున మూసి కాలువలోకి కాలేశ్వరం గోదావరి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్, పడిగేల రేణుక ప్రదీప్, జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాకోటి రాము, బెండ శ్రీనివాస్, శివ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవఖానాలను ప్రజలు ఉపయోగించుకోవాలి

- సర్పంచ్ కృష్ణారెడ్డి



భువనగిరి రూరల్, జూన్ 17(తీన్మార్ న్యూస్):

వడపర్తి గ్రామంలో పల్లె దావకానలోని (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్) ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జన ఆరోగ్య సమితి కమిటీని సమావేశన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ చైర్పర్సన్, గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ పల్లె దవాఖానలను గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. దానిలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకోరావాలని కోరారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటు, ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాంచన, ఏఎన్ఎం కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి జుబైర్, వార్డుమెంబర్ జూపల్లి మౌనిక సురేష్, గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ పాండాల మైసయ్య, ఆశ కార్యకర్తలు కసగొని లలిత, ఐలమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం కొరకు మండలాన్ని ఏర్పాటు చేయాలి




రాజపేట, జూన్ 17(తీన్మార్ న్యూస్):

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలంగా పరిపాలన సౌలభ్యం మేరకు ఏర్పాటుచేసి గెజిట్ ను విడుదలచేయలని డిమాండ్ చేశారు. శనివారం రోజున గ్రామస్తులు చేపట్టిన దీక్ష 312 వ రోజు చేరుకుంది. చుట్టు ఉన్న గ్రామప్రజల మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు.%చీ%ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, చల్లూరి చిన్నపోచయ్య, కొన్నే పోచయ్య, బందరీ రాజు, కలకుట్ల కొమురయ్య, బిజ్జల వెంకటలింగం, కటకం నగేష్, కటకం శివ, బొమ్మ నరేశ్, కటకం ప్రశాంత్, కటకం గణేష్, తుంగ యాదగిరి, గొ౨ె%శీ%కల శంకరయ్య, గణపురం నర్సింహులు, బల్ల బాలారాజు, లెల్లెపాటి పాపిరెడ్డి, ఎండీ హుషేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశేలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో పాల్గోన్న అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



రాజపేట, జూన్ 17(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండల కేంద్రంలో మరణించిన గద్ద లక్ష్మీ కుటుంబానికి శనివారం జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, దాచేపల్లి రాజు, గాండ్ల నర్సింగ రావు, సంగేమ్ మధు, గౌటే రాజు, కోయ మధు, సాధనబోయిన శంకర్, చింతం వేణు, జడల శేఖర్, లక్ష్మణ్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. అంతకుముందు కుటుంబాన్ని పరామర్శించారు.

## క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ చింతకింది వెంకటేశ్వర్లును పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే

- జడ్పిటిసి ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదల నగేష్

ఆలేరు, జూన్ 17(తీన్మార్ న్యూస్):

క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ చింత కింది వెంకటేశ్వర్లు తండ్రి చింత కింది వాసుదేవ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడతూ మరణించారు. ఈ రోజు వారి చిత్రపటానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుదుదుల నగేష్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా నగేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఇంటికి పెద్ద దిక్కును కోలిపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, చింతకింది మురహరి, వరుణ్, వర్ధన్, శ్వేత, తేజ, మహమ్మద్ రసూల్, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సిఐ సురేందర్‌రెడ్డికి ఘన సన్మానం



రాజాపేట, జూన్ 17(తీన్మార్ న్యూస్):

మండల కేంద్ర పోలీస్ స్టేషన్ పరిధి రేణికుంట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న తిరుపతి మాడల్ లో 7 ద్వారాలలో శ్రీ సంకల్ప సిద్ది వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శనివారం యాదగిరిగుట్ట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సిఐ కి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు భజన భక్తులు రేణికుంటవాసులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి శనివారం సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సోదిరెడ్డి, నాగిరెడ్డి, కుంభాల ఎల్లారెడ్డి, కూర బద్రీనాథ్, తమ్మడ శ్రీనివాస్, వి.రాఘవేంద్ర సిఐ కి ప్రత్యేకంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో రాజాపేట,రేణికుంట భక్తులు ఈ కార్యక్రమంలో నంగునూరు కృష్ణ, సోమసాని చంద్రం, గుర్రాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు మరియు ఇతర కార్మికలకు ఉచిత మెడికల్ క్యాంప్



కనగల్, జూన్ 17(తీన్మార్ న్యూస్):

తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ వారి సహకారంతో యడవల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనగల్ మండలంలోని గడ్డంవారి యడవల్లి గ్రామంలో మెగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. గ్రామంలోని లేబర్ కార్డు కలిగిన ప్రతీ కార్మికునికి రూ.15000/- వేల రూపాయల విలువగల వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అనంతరం మెడిసిన్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ఖాసీం మాట్లాడుతూ వివిధ రకాల కార్మికులకు ఇలాంటి మంచి ఉచిత సేవలు అందిస్తున్న ఆరోగ్య శాఖ వారికి అలాగే గ్రామంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలకు సహకరిస్తున్న గ్రామ యూత్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యడవల్లి యూత్ అధ్యక్షులు ముచ్చపోతుల నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ దొంతరబోయిన వెంకన్న, గ్రామ కారోబార్ జంగాల సురేష్, డాక్టర్లు డిస్టిక్ కో-ఆర్డినేటర్ చిరుమర్తి శ్రీనయ్య, డిస్టిక్ క్యాంప్ కోఆర్డినేటర్ బండారు శంకరయ్య డాక్టర్లు మధు, పవన్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట మహిళాలకు గౌరవం ఎక్కడ......?



- తక్షణమే టాయిలెట్లను ఏర్పాటు చేయాలి
- వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేత
- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్
- మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూధన్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్) :

వనపర్తి జిల్లా, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బాలికల పాఠశాలను గత వారం క్రితం సందర్శించిన జిఎంఆర్ స్వయంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, క్లాస్ రూమ్ లు, టాయిలెట్లు, డైనింగ్ హాల్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల బాధలను చూసి నేడు వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ ని కలసి బాలికల పాఠశాలలో తక్షణమే టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి కోరారు. వెంటనే స్కూల్ బిల్డింగ్ నిర్మించాలని, డైనింగ్ హాల్ నిర్మాణానికి చొరవ తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూధన్ రెడ్డి మరియు కొత్తకోట మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సింగారంలో సెల్ టవర్ బ్యాటరీలు చోరీ

రాజపేట, జూన్ 17(తీన్మార్ న్యూస్):

రాజపేట మండలం, సింగారం గ్రామ పరిధిలోని ఎయిర్ టెల్ సెల్ టవర్ బ్యాటరీలు శుక్రవారం అర్ధరాత్రి చోరీకి గురయ్యాయి. శనివారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సెల్ టవర్ కు బిగించిన10 బ్యాటరీలలో 8 బ్యాటరీలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు చెప్పారు. లక్ష రూపాయలకు పైగా విలువ ఉంటుందని వారన్నారు.



# పిల్లల విద్యా సామర్థ్యాన్ని పెంచాలి





- ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ కొడారి వెంకటేష్
- సీఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల వినోద్ కుమార్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్):

మూడు దశాబ్దాల కాలంగా విద్యా సామర్థ్యాలు సాధించుట లో విద్యార్థులు వెనుకబడి ఉన్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వాల తప్పనిసరి బాధ్యత అని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్, సీఆర్పీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల వినోద్ కుమార్ లు అన్నారు. శనివారం మండలంలోని హనుమపురం గ్రామంలో విద్యా సామర్థ్యాన్ని పరిశీలన చేసిన అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం లో సుమారు 26 జిల్లాల్లో రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారుల (డిఈవో) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రాష్ట్రంలో సుమారు 500 మండల విద్యాధికారుల (ఎంఈవో) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సుమారు 4 వేల పాఠశాలల్లో రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు లేరని, సబ్జెక్టు టీచర్ల ఖాళీలున్నాయని వారున్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అలాగే 2020 మార్చిలో తొలగించిన విద్యా వాలంటీర్ల ను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలన చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శు లకు నివేదిక పంపిస్తామని వారున్నారు. ఈ విద్యా సామర్థ్యం పరిశీలన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుమగంటి వెంకటేష్, సామాజిక కార్యకర్తలు రంగాదివ్య, ఏనుగు రాధ, గ్రామస్థులు ఏనుగు మల్లారెడ్డి ,6,7,8,9 తరగతులకు చెందిన ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఒక జీవన విధానం
















- సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- ఘనంగా ప్రారంభమైన ఐలు రాష్ట్ర మూడవ మహాసభలు
- ఐలు జండా ఆవిష్కరణ చేసిన సీనియర్ న్యాయవాది కొత్త బుచ్చిరెడ్డి
- 400 మంది ప్రతినిధులు హాజరు

భువనగిరి జిల్లా బ్యూరో (తీన్మార్ న్యూస్):

భారత రాజ్యాంగం కేవలం లిఖితపూర్వకమైన డాక్యుమెంటే కాదు అది ఒక జీవన విధానం భారతదేశం ఎలా ఉండాలి, ఒక ఆలోచన అని సుప్రీంకోర్టు రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, హైకోర్టు జస్టిస్ కూనురు లక్ష్మణ్ లు తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి ఏ అనంతరెడ్డి నగర్, కొండపల్లి ఉత్తమ కుమార్( దీప్తి హెూటల్లో) ప్రాంగణంలో రాష్ట్ర అధ్యక్షులు జే.విద్యాసాగర్ అధ్యక్షతన అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అఖిల భారత న్యాయవాదుల సంఘం జెండాను సీనియర్ న్యాయవాది ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త బుచ్చిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాద వృత్తి సాధారణ వృత్తి కాదన్నారు. రాజ్యాంగంలో రాసిన పేర్కొనబడిన ఏకైక వృత్తి అని తెలిపారు. న్యాయవాదిగా బార్ కౌన్సిల్లో ఎంటర్ అయినప్పుడు చేసిన శపథం మరోసారి అందరం చదువుకోండి అని కోరారు. భారత రాజ్యాంగంలో పౌర హక్కులు చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాజ్యాంగం కాపాడె బాధ్యత మన పై ఉందన్నారు. ఇది ఉన్నతమైన వృత్తి అని సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సుదర్శన్ రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 400 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు ఆల్ ఇండియా కార్యదర్శి సురేంద్రనాథ్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, ఏఐఎల్ రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, ఐలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శిలు కొల్లి సత్యనారాయణ, నర్రా శ్రీనివాసరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడి వెంకటరెడ్డి, ఎండి ఇస్మాయిల్, కే.సోమయ్య, చింతల రాజశేఖర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, రావుల రవీందర్ రెడ్డి బాబురావు కేశవరెడ్డి, లింగారెడ్డి, జగత్, బొల్లెపల్లి కూమార్, మెహన్, ఎండి నిహాల్, బోడ్డు కిషన్, వెదేశ్వర్, శంకర్, ఐలయ్య, గొలనుకొండ లింగయ్య, పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న ఐలు రాష్ట్ర మహాసభలు..

భువనగిరిలో ఏర్పాటు చేసిన అఖిల భారత న్యాయవాదుల మూడవ రాష్ట్ర మహాసభలు ఏర్పాటు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రాంగణం వద్ద తోరణాలతోపాటు స్వాగత కటౌట్లను ఏర్పాటు చేశారు. ప్రాంగణంలో కూడా భువనగిరి చరిత్రకు సంబంధించిన సుమారు 60 కటౌట్లను ఏర్పాటు చేశారు. న్యాయవాదులు హక్కులు, డిమాండ్లు, కక్షిదారుల ఇబ్బందులకు సంబంధించిన ప్రచురణలను ప్రదర్శించారు. అవి న్యాయ వాదులను ఆకట్టుకున్నాయి. భువనగిరి చరిత్రను న్యాయవాదులు వాటిని చదువుతూ తెలుసుకున్నారు. ప్రముఖ చిత్రకారుడు చంద్రకుమార్ వాటిని తయారుచేసి ఏర్పాటు చేశారు. ప్రాంగణం వద్ద నవతెలంగాణ బుక్ హౌస్ న్యాయవృత్తికి సంబంధించిన పుస్తకాల అమ్మకాల స్టాల్ ఏర్పాటు చేశారు. పుస్తకాలను న్యాయవాదులు కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

- మల్కిజ్ గూడ ఎంపీటీసీ శారద శంకర్



యాచారం, జూన్ 17(తీన్మార్ న్యూస్):

యాచారం మండలం మల్కిజ్ గూడ గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులకు శనివారం బిఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీ శారద శంకర్ రూ.14000/- వేల రూపాయల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంతంలోనే ప్రతిభ గల క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా సామాగ్రిని అందించినట్టు, క్రీడా కారుల ప్రతిభను వెలికి తీయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు. యువకులు చెడు వ్యసనాల వైపు మరలకుండా మంచి క్రీడా స్ఫూర్తితో పలు పోటీల్లో పాల్గొని రాణించాలని యువకులకు సూచించారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు తన వంతు సహకారాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. క్రీడలు ఆరోగ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తాయని, యువత ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ యొక్క కార్యక్రమంలో అబ్బయ్య, అనంతరెడ్డి, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, రామకృష్ణ, రాజశ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

- అభివృద్ధి చేస్తున్నామని ఉత్త ఉత్త ప్రకటనలు
- డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- ఎమ్మెల్యే అల తీరుపై జిఎంఆర్ ఫైర్
- మాట తప్పి ప్రజలను మోసం చేస్తూ
- డిగ్రీ కాలేజ్ మటన్ మార్కెట్ ఉర్దూ మీడియం సంతా బజార్ హామీలు చేతకానితనానికి నిదర్శనం
- అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా ఎమ్మెల్యేకు సవాల్
- మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూధన్ రెడ్డి



దేవరకద్ర ప్రతినిధి, జూన్ 17(తీన్మార్ న్యూస్):

దశాబ్ది ఉత్సవాల పేరుతో 40 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పుకుంటున్న ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎక్కడ 40 కోట్ల అభివృద్ధి పనులు ఎక్కడ చేశారో వచ్చి చూపించాలని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూధన్ రెడ్డి ఎమ్మెల్యే ని హెచ్చరించారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నేడు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూధన్ రెడ్డి. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నామని ప్రకటనలు తప్ప, స్థానిక ఎమ్మెల్యే మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిందేమి లేదని జియంఆర్ అన్నారు. స్క్రీన్లు పెట్టి అభివృద్ధి ప్రకటనలు చూపించడం కాదు, స్ట్రీట్ లలో వచ్చి అభివృద్ధి చూయించాలంటూ ఎమ్మెల్యే అల కు సవాల్ విసిరిన జియంఆర్. కొత్తకోట మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే అల తీరుపై జిఎంఆర్ ఫైర్ అయ్యారు, 25వేల జనాభా గల పెద్ద మున్సిపాలిటీ అయిన కొత్తకోటలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి, కాలేజీ ఏర్పాటు చేయకపోవడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనమన్నారు. మటన్ మార్కెట్ ఏర్పాటు చేస్తామంటూ, ఉర్దూ మీడియం డిగ్రీ కాలేజ్ కాలేజీ ఏర్పాటు చేస్తామంటూ, సంతా బజార్ ఏర్పాటు చేస్తామంటూ చెప్పి, మాట తప్పి, ప్రజలను నిలువను మోసం చేసి ఇప్పుడు దశాబ్ది ఉత్సవాల పేరుతో మళ్ళీ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొత్తకోట కు స్థానిక ఎమ్మెల్యే అల ఇచ్చిన హామీలు, చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమంటూ ఎమ్మెల్యే అలకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కొత్తకోట మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షుడి వివాహ వార్షికోత్సవ వేడుక

- ముఖ్య అతిథిగా బీసీ పొలిటికల్ జెఏసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





దేవరకద్ర ప్రతినిధి ,జూన్ 17(తీన్మార్ న్యూస్):

బీసీ పొలిటికల్ జెఏసి మదనాపురం మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు - మమత ల వివాహ వార్షికోత్సవ వేడుక గద్వాల్ జిల్లా జమ్మిచేడులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీసీ పొలిటికల్ జెఏసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల జమ్మిచేడులోని జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు కావలి మధులత, శేఖర్ గౌడ్, అంజన్న యాదవ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్ ట్రస్టు ఆధ్వర్యంలో సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



వెంకటాపూర్, జూన్ 17 (తీన్మార్ న్యూస్):

నిరుపేద మృతుడి కుటుంబానికి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సాయం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి అల్లం సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా శనివారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివార్పించారు. అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు గ్రామస్థులు ఉన్నారు.

## చంద్రబాబు వారసులు మల్లివస్తున్నారు జరా జాగ్రత్త సుమా

- సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి

గోవిందరావు పేట, జూన్ 17 (తీన్మార్ న్యూస్):

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో తెలంగాణ యాదవ మహాసభ మండల అధ్యక్షులు బొల్ల రాజాలు యాదవ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎన్నో కష్ట నష్టా లకు ప్రాణ త్యాగాలను చేసి తెలంగాణ సాధించు కున్నాం ఉద్యమ సమయంలో గోడ మీద పిల్లులుగా కూర్చున్న వ్యక్తులను ప్రజలు ఇక్కడ పాలకులుగా గెలిపించారు. చంద్రు బాబు. తన వారసునికి తెలంగాణ లో పార్టీ పగ్గాలు ఢిల్లీలో కూర్చొని ఇప్పించుకున్నారు కానీ తెలంగాణ ప్రజలు గమనించి ఆ పార్టీకి పునాదులు లేకుండా చేశారు. చంద్రబాబు వారసులు మూడు రంగుల పార్టీకి అమ్ముడు పోకుండా చంద్ర బాబు సలహాతో ఇక్కడ ఓపిక పట్టి తిష్ట వేశారు. అటువంటి చంద్ర బాబు వారసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి లేకుంటే మళ్ళీ గెలిచి ఈ సారి మతవాదులకు సపోర్టు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు ఇప్పుడు చేస్తున్న యూ టర్న్ గమనించండి, చంద్రబాబు ఆలోచన తెలంగాణకు ప్రమాదకరమే, ఆ చంద్రబాబు వారసులను ఓడించడమే ధ్యేయంగా పెట్టు కోకుంటే తెలంగాణ ప్రజలు మృత్యు కోరల్లో చిక్కి నలిగిపోక తప్పదని సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ తెలిపారు.



# రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు

- వరంగల్ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలపై అధికారులకు మంత్రి కేటీఆర్ ఆదేశాలు
- మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో తుది జాబితా రూపొందించాలని సూచన
- జర్నలిస్టుల భేటీలో వెల్లడి

హన్మకొండ జిల్లా బ్యూరో (తీన్మార్ న్యూస్):

జిల్లాల్లోని జర్నలిస్టు లందరికీ వెంటనే ఇళ్ళ స్థలాలు కేటాయించాలని రాష్ట్ర మున్సిపల్,ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అధికారులను ఆదేశించారు. ఇక్కడ జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ భూములు ఎక్కడ కేటాయించారో వాటి భూమి ధర చెల్లింపునకు ఖాతా నంబరు వెంటనే ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్ ను టీయూడబ్ల్యూజే 143 నేతలు ఇళ్ళ స్థలాలు,జర్నలిస్ట్ సమయాలపై కలిశారు. వరంగల్ జిల్లాలో రెండు జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలు ఉండగా, అధికారులు గతంలోనే వాటికి భూములను కేటాయించారు. అయితే ఇందుకు సంబంధించి భూమి ధర చెల్లింపునకు ఖాతా నంబర్ ఇస్తే తాము డబ్బులు చెల్లిస్తామని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే హౌసింగ్ సొసైటీల్లో లేని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయమై టీయూడబ్ల్యూజే 143 నేతలు లెనిన్, కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, మెండు రవీందర్, చిలుముల సుధాకర్, వెంకన్న, రాజేంద్ర ప్రసాద్, తదితరులు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి రెండు హౌసింగ్ సొసైటీల్లోని సభ్యులు పోగా, మిగిలిన సభ్యుల జాబితాను రూపొందించాలని మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణకు కేటీఆర్ సూచించారు. జాబితా ఫైనల్ అయితే వారికి కూడా ఇళ్ల స్థలాల కోసం భూమి కేటాయించాలని మంత్రి కేటీఆర్ అక్కడే ఉన్న కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న అర్హులైన జర్నలిస్టులు ఎవరూ ఇళ్ళ స్థలాల కోసం ఆందోళన చెందొద్దని, అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు వస్తాయని స్పష్టమైన హామీ ఇచ్చారు. హైదరాబాద్ జర్నలిస్ట్ ల ఇళ్ళ స్థలాలపై కూడా నిన్ననే అల్లం నారాయణ తో మాట్లాడానని,జే ఎన్ జే సొసైటీ తో సహా ప్రతి జర్నలిస్ట్ కు ఇళ్లు అందించే విషయమై త్వరలోనే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి తో భేటీ అయిన వారిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన 18 మందికి జరిమానా

- అందులో 7మందికి జైలు శిక్ష
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- యాదాద్రి ట్రాఫిక్ సిఐ శివశంకర్

యాదగిరిగుట్ట, జూన్ 17(తీన్మార్ న్యూస్):

మద్యం సేవించి వాహనం నడుపుతూ యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 18 మంది వ్యక్తులకు శనివారం ఆలేరు జేఎఫ్ సీఎం కోర్టు జైలు శిక్షలు, జరిమానాలు విధించిందని రాచకొండ పోలీస్ కమిషనరేట్ యాదాద్రి ట్రాఫిక్ సిఐ కె.శివశంకర్ తెలిపారు. శనివారం ఆయన వాటి వివరాలు ఇలా ఉన్నాయన్నారు. 11 మందికి కేవలం రూ.2000/- రూపాయలు జరిమానా విధించారని, 06 మందికి రూ.2000/- రూపాయల జరమానా తో పాటు ఒక రోజు జైలు శిక్ష విధించారన్నారు. మరొకరికి రూ.2000/- రూపాయల జరమానాతో పాటు రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు చెప్పారు. జరిమానా మొత్తం - రూ.36,000/- వీటిలో ద్విచక్ర వాహనాలు 08, మూడు చక్రాల వాహనం 01 నాలుగు చక్రాల వాహనాలు 09 ఉన్నాయన్నారు.మద్యం సేవించి వాహనం నడిపిన వారిని, వారి అనుచరులను ఉద్దేశించి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాల పై ట్రాఫిక్ సిఐ శివశంకర్ అవగాహన కల్పించారు. ఎవరైనా సరే నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# అంతా మాఇష్టం..

## చెలరేగిపోతున్న ఇసుక మాఫియా...






- అధికార పార్టీ పేరుతో ఇసుక రవాణా
- మంత్రి పేరుతో స్థానిక నాయకుల ఇష్టారాజ్యం
- ఇసుక మాఫియా తో మంత్రికి ముప్పు

పెబ్బేరు, జూన్ 17(తీన్మార్ న్యూస్):

జిల్లాలో రాజకీయ నాయకులకు కాసుల వర్షం కురిపించే వ్యాపారం ఏదైనా ఉందా అంటే అదే ఇసుక దందానే. అందుకే అధికారంలోకి వస్తే చాలు నాయకులంతా నదుల మీదపడి ఇసుకను దోచుకుంటూ ఉంటారు. లేదా ఇసుక మాఫియాకు సహకరిస్తూ చేతికి మట్టి అంటకుండా మేనేజ్ చేస్తుంటారు. పెబ్బేరు మండలంలోని రంగాపురం కృష్ణానది నుండి ఇసుకను రంగాపురం శివారులో డంపులు చేసి రాత్రి 7గంటల వరకు అక్రమంగా తరలించేస్తున్నారు. దీనికి అధికార పార్టీ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా రంగాపురం, రాంపురం, గుమ్మడం, శాఖాపురం తదితర గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా రోజు రోజుకు అధికమవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. అక్రమ రవాణా జరుగుతున్న సమయంలో అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి స్పందన లేదంటూ మండల ప్రజలు అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన అధికారులే అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా రంగాపురం, రాంపురం, గుమ్మడం, శాఖాపురం తదితర గ్రామాల నుండి ఇసుక అక్రమ రవాణా రోజు రోజుకు అధికమవుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. అక్రమ రవాణా జరుగుతున్న సమయంలో అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి స్పందన లేదంటూ మండల ప్రజలు అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన అధికారులే అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు ఇసుక మాఫియాతో జత కట్టి అధికారులతో మాట్లాడుతూ మధ్యవర్తిత్వం చేస్తున్నారనే విమర్శలు కూడా జోరందుకున్నాయి. మండలంలోని తదితర గ్రామాల్లో ఉన్న కొందరు అధికార పార్టీ నాయకులు ఇసుక అక్రమ రవాణా విషయంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఆ ప్రాంత ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణాను ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తే అందుకు వారు చెప్తున్న సమాధానం ఆశ్చరకరంగా ఉంది. అంతా మా ఇష్టం.. మీరెవరు అడ్డుకునేందుకు అనే రీతిలో జవాబిస్తున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీ నాయకులు కొందరు ఇసుక మాఫియాలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో అధికార పార్టీలో కొంత మేర చిక్కులు తెచ్చి పెడుతున్నాయని, ఆ ప్రభావం స్థానిక మంత్రి పై పడుతుందనే వాదనలు కూడా వినబడుతున్నాయి. ప్రజలకి, కార్యకర్తలకు మధ్యవర్తిత్వంగా ఉండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేర్చేనాయకులే అక్రమ ఇసుక దందాలో ఉండటంపై ఆ పార్టీలో నిరుత్సాహం ఏర్పడుతుందని పలువురు అధికార పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పలు పత్రికలు,ఛానెల్ లలో అక్రమ ఇసుక దందాపై కథనాలు వెలువరించినా.. పలువురు ఇసుక మాఫియాలో ఉన్న నేతలు బహిరంగంగానే.. రాస్తే రాసుకోండి.. మాకేంటి, అధికార పార్టీ నాయకులు, అధికారులే మాకు అండగా ఉన్నారంటూ చెప్పడం కొసమెరుపు.

### అభివృద్ధికి నిలువుటద్దం మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రభుత్వం నుండి అనేక నిధులు మంజూరు చేయిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ పథకాలను వీలైనంత వరకు ప్రజలకు అందిస్తూ ఈ ప్రాంత ప్రజలకు చేరువవుతున్నారు. కానీ పెబ్బేరు మండలంలోని అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు వ్యవహరిస్తున్న తీరుతో బిఆర్ఎస్ పార్టీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రి పైన కూడా కొద్దో, గొప్పో ప్రభావం చూపనుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా పెబ్బేరు మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై, వారికి సహకరిస్తున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, జూన్ 17 (తీన్మార్ న్యూస్):

కూసుమంచి తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం కార్యాలయంలోని సిబ్బంది గొడవ జరిగిన మరుసటి రోజునే ఎమ్మెల్యే కందాళ రాకాతో ఉద్యోగులు కంగారు పడ్డారు. అలాగే సిబ్బంది గొడవ గురించి తహశీల్దార్ మీనన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చారు. బీసీ బంధు, పోలీస్ రిక్రూట్మెంట్ కోసం జారీ చేసే ఆదాయ ,కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యముకు కారణాలను ఎమ్మార్వోతో అడిగి తెలుసుకున్నారు. సోమవారం వరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఆదేశించారు. కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని, అవినీతిని సహించమని, మనమందరం ఉన్నది ప్రజాసేవ కోసమే అని సిబ్బందిని హెచ్చరించారు. డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా ఉన్నారు.



## చట్ట విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

- ఏబీవీపీ కోఠి జిల్లా కన్వీనర్ సభావట్ కళ్యాణ్





హైదరాబాద్, జూన్ 17(తీన్మార్ న్యూస్):

ఏబీవీపీ కోఠి జిల్లా ఆధ్వర్యం లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో పుస్తకాలు అమ్ముతున్న స్థానిక గోషామహల్ శ్రీచైతన్య హై స్కూల్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కోఠి జిల్లా కన్వీనర్ సభావట్ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇబ్బందులకి గురి చేస్తుందన్నారు అదే కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్లాల్లో పాఠ్యపుస్తకాలు అమ్ముతూ విద్యార్థులని ఇబ్బంది పెడుతుందన్నారు. ఇలాంటి పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంఈవో కి ఎన్ని సార్లు చెప్పిన నిమ్మకు నీరేతినట్లు వ్యవహారిస్తున్నారని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అలాంటి పాఠశాలల పైన చర్యలు తీస్కొని యాజమాన్యం పైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ఎంఈవో ని అధికారం నుండి తొలగించేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ నగర కార్యదర్శి నితిన్, అధ్యక్షులు దిలీప్, సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సజన్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందాళ



కూసుమంచి, జూన్ 17 (తీన్మార్ న్యూస్):

కూసుమంచి మండలం రాజుపేట బజార్ గ్రామ సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై, ఆయన చిత్ర పట్టానికి పూలమాలలువేసి, నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ , ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, కల్లూరిగూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, వేముల వీరయ్య, జక్కేపల్లి సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన మంత్రి తుమ్మల



కూసుమంచి, జూన్ 17 (తీన్మార్ న్యూస్):

మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం కూసుమంచి మండలంలో పర్యటించారు. రాజుపేట బజార్ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ వెంకటేశ్వర్లు ఇటీవలే గుండెపోటుతో మృతి చెందగా వారి దశదిన కర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, జూకూరి గోపాలరావు, బండి జగదీష్, రేలా వెంకటరెడ్డి, రాజుపేట బజార్ ఉప సర్పంచ్ భూక్య శ్రీను, వార్డ్ మెంబర్లు బొమ్మగాని రమేష్, కొల్లూరు సైదయ్య, కొండ సైదులు, అప్పల నాగేశ్వరరావు, అంజయ్య, కాసాని ఉపేందర్, సురేష్, ఎల్లయ్య, జనార్థన్, రఘునాయక్, పాషా, పత్తి శ్రీనివాస్, కందాల వీరబాబు, పోలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తలాయి జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- కేసీఆర్ హామీ ఇచ్చి 15 ఏళ్ళైనా ఎందుకు పూర్తి చేయలేదు?
- ఆదివాసీల అభివృద్ధి,సంక్షేమం పట్టని బీఆర్ఎస్ పార్టీ

బెజ్జూర్, జూన్ 17 (తీన్మార్ న్యూస్):

ప్రాణహిత నదిపై నిర్మించ తలపెట్టిన తలాయి జల విద్యుత్ కేంద్రాన్ని ప్రభుత్వం ఎందుకు నిర్మించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ఓటు మీదే -నోటు మీదే అనే నినాదంతో పార్టీ సిర్పూర్ ఇంచార్జ్ అర్షద్ హుస్సేన్ చేపట్టిన యాత్ర బెజ్జూర్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కొనసాగింది. బెజ్జూరు మండలం తలాయి గ్రామ సమీపంలో నిర్మించ తలపెట్టిన జల విద్యుత్ కేంద్రం స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తలాయి జల విద్యుత్ కేంద్రం నిర్మిస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి 15 ఏళ్ళైనా ఇంతవరకు దానికి అతీ గతీ లేదని విమర్శించారు.జల విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు తలాయి వద్ద పుష్కలమైన జల వనరులు ఉన్నా కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు నిర్మించడం లేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపడితే జిల్లా అంతటికి విద్యుత్ సరిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో పాలకులు హామీలు ఇవ్వడం తప్ప,ఆచరణకు నోచుకోవడం లేదని విమర్శించారు. జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. జల విద్యుత్ కేంద్రాన్ని తక్షణమే నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తలాయి జల విద్యుత్ కేంద్రం దానికి అనుసంధానంగా ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తే ఇక్కడున్న బీడు భూములన్నీ సస్యశ్యామలమవుతాయని తెలిపారు.తెలంగాణ ఏర్పడిన తరువాత ఆదివాసీ, గిరిజన బిడ్డల బతుకులు బాగు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఆదివాసీలకు పోడుపట్టాలు ఇవ్వడంలో రిజర్వేషన్లు పెంచడంలో బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే వెంటనే ఆదివాసి గూడెల్లో ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించే బాధ్యతను కూడా బీఎస్పీ తీసుకుంటుందన్న ఆయన వచ్చే ఎన్నికల్లో అధికారం టిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు.



## ప్రభుత్వ విద్యపై లేని శ్రద్ధ కార్పొరేట్ విద్యపై ఎందుకు

మక్తల్, జూన్ 17 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు బాగానే మక్తల్ లో పట్టణ ప్రగతి కార్యక్రమం లో స్థానిక శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి కార్పొరేట్ విద్యా సంస్థలకు మద్దతుగా మాట్లాడారని విద్యార్థి ప్రదర్శన ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ పిడీఎస్యు జిల్లా కార్యదర్శి అజయ్లు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా కార్పొరేట్ విద్యావ్యవస్థకు అనుకూలంగా మాట్లాడడం సిగ్గుచేటైన విషయం. ఏనాడైనా ప్రభుత్వ బడులను సందర్శించారా, మౌలిక సదుపాయాలు లేకుండా చాలీచాలని చదువులతో కాలం వెళ్ళదిస్తున్న పేద ప్రజల బడులపై లేని శ్రద్ధ, కార్పొరేట్ బడులపై ఎందుకు పేద ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కార్పొరేట్లకు అనుకూలంగా మాట్లాడడం చూస్తుంటే ఆశ్చర్యం కలిగిస్తుంది. మొత్తం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు లేని పాఠశాలల గురించి ఏనాడైనా ఆలోచించారు. ఎందుకు ప్రభుత్వ బడులకు ప్రజలు తమ పిల్లలని పంపడానికి సిద్ధంగా లేరో ఏనాడైనా చింతించారాఅసలు పేద ప్రజలపై లేని శ్రద్ధ కార్పొరేట్లపై ఉండడం వెనక చూస్తుంటే మీరు ఎవరికి ప్రయోజనం చేకూరుస్తున్నారో అర్థం అవుతుంది. ప్రభుత్వ బడులంటేనే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల బడులుగా మారిపోయాయి. ఉన్నత కుటుంబాల నుంచి ఒక్కరైనా మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నారా అలా చేర్పించినట్టు ఎక్కడైనా దాఖలాలు ఉన్నాయా చెప్పండి. మక్తల్ చుట్టుపక్కల గ్రామాల గురించి అలా పక్కనుంచితే మక్తల్ పట్టణంలో కేంద్రంలో ఉన్న ఒక్క పాఠశాలల్లోనైనా సరైన వసతులు ఉన్నాయో లేదో ఆలోచించని మీరు విద్యార్థి, ప్రజా సంఘాలు పై ఆరోపణలు చేయడం సరైంది కాదు. రాష్ట్రంలో కెసిఆర్ సైతం ఏనాడు కూడా కార్పొరేట్ విద్యకు అనుకూలంగా మాట్లాడిన చరిత్ర లేదు. అలాంటిది మీరు బహిరంగంగా ప్రభుత్వ బడులను హాస్టలను గాలికి వదిలేసి, కార్పొరేట్ విద్యా సంస్థలు మక్తల్ కు వస్తే విద్యావ్యవస్థ బాగుపడుతుంది అనడం మీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం. కార్పొరేట్ వస్తే పేద ప్రజలకు ఎట్లా నాణ్యమైన విద్య అందుతుందో చెప్పాలని ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాము. వేలల్లో ఫీజులు వసూలు చేసి ఫీజుల పేరుతో అవమానాల పేరుతో గత పది సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 2600 మంది పిల్లలు చనిపోయారని అధికారిక లెక్కలే చెబుతుంటే మీకు అది కనపడడం లేదా. కార్పొరేట్ విద్యా వ్యవస్థలో పిల్లలు చనిపోవడం లేదని మీరు నిరూపిస్తే అంబేద్కర్ చౌరస్తాలో చర్చకు సిద్ధమని విద్యార్థి ప్రజా సంఘాలుగా ప్రకటిస్తున్నాము. విద్యా నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల అనుమతులు పొందారు ఇది నిజం కాదా కేవలం మీ బలవంతంగానే అనుమతులు వచ్చినట్లు మక్తల్ పట్టణ ప్రజలందరికీ తెలుసు. ప్రజా ప్రతినిధిగా కార్పొరేట్ విద్యా వ్యవస్థలను ప్రోత్సహించడం,వాటికి అనుకూలంగా ప్రచారం కల్పించడం చట్ట వ్యతిరేకమైన చర్య అవుతుంది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, జిల్లా సహాయ కార్యదర్శి బాలు,అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీను, పి డి ఎస్ యు జిల్లా నాయకులు శేఖర్, అజయ్ లు పాల్గొన్నారు.



## వాయుసేన సేవలు అద్భుతం

- సరికొత్త సాంకేతికతో సవాళ్లకు సమాధానం
- కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ ముఖ్య అతిథిగా రాష్ట్రపతి
- దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హైదరాబాద్,జూన్17(తీన్మార్ న్యూస్) :

టర్కీ భూకంప సహాయ చర్యల్లో భారత వాయుసేన బాగా పని చేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. కరోనా సమయంలోనూ వాయుసేన అద్భుతంగా పని చేసిందని కొనియాడారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు సరికొత్త సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. సుఖోయ్ జెట్‌లో ప్రయాణం గొప్ప అనుభూతి ఇచ్చిందని మెచ్చుకున్నారు. ఫైటర్ జెట్ పైలట్లలో మహిళలూ ఎక్కువ మంది ఉండటం సంతోషంగా ఉందన్నారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో శనివారం పరేడ్ నిర్వహించారు. కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. క్యాడెట్ల నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్‌కు రివ్యూయింగ్ అధికారికంగా రాష్ట్రపతి వ్యవహరించడం ఇదే తొలిసారి. క్యాడెట్లకు, వారి తల్లిదండ్రులకు ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను క్యాడెట్లు గుర్తించుకోవాలన్నారు. నగరంలోని దుండిగల్‌లో జరిగిన ఎయిర్ ఫోర్స్ అకాడమీ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ వైమానిక దళం అన్ని శాఖల్లోనూ మహిళా ఆఫీసర్లను రిక్రూట్ చేయడం సంతోషకరమన్నారు. మహిళా ఫైటర్ పైలెట్ల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరగనున్నట్లు ఆమె వెల్లడించారు. ఏప్రిల్‌లో తేజ్‌పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్ 30 ఎంకేఐ ÷టైర్ జెట్‌లో విహరించినట్లు ఆమె తెలిపారు. దాదాపు 30 నిమిషాల పాటు ఆ జెట్‌లో బ్రహ్మపుత్ర, తేజ్‌పూర్ లోయల్లో విహరించానని, హిమాలయాల అద్భుతాలను వీక్షించినట్లు ఆమె తెలిపారు. సముద్ర మట్టానికి రెండు కిలోమీటర్ల ఎత్తులో దాదాపు గంటకు 800 కిలోమీటర్ల వేగంతో ఎగరడం గొప్ప అనుభూతిని మిగిల్చినట్లు ముర్ము తెలిపారు. భవిష్యత్తు యుద్ధాలను దృష్టిలో పెట్టుకుని వైమానిక దళం ముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు.

## విపక్షాల ఐక్యతకు గట్టిగా కృషి

- 23న ప్రతిపక్షాల ఉమ్మడి భేటీ
- కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే ఐక్యతకు చర్యలు
- బీహార్ సిఎం నితీశ్ కుమార్ వెల్లడి

పాట్నా,జూన్17(తీన్మార్ న్యూస్) :

సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనడానికి భారతీయ జనతా పార్టీ భయపడు తోందని బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ అన్నారు. నితీశ్ కుమార్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఈ నెల 23న ప్రతిపక్షాల సమావేశం జరుగుతుందని చెప్పారు. ప్రతిపక్షాల మధ్య ఐక్యత పెరుగుతుండటంతో బీజేపీకి భయం పట్టుకుందన్నారు. రాహుల్ సమక్షంలో విపక్షాల ఐక్యతపై చర్చించి ఐక్యతకు కృషి చేస్తామని అన్నారు. అదే సమయంలో హిందుస్థాన్ అవామ్ మోర్చా-సెక్యులర్ వ్యవస్థాప కుదు జీతన్ రామ్ మాంఝీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బిహార్ అధికార కూటమి మహాకూటమి పార్టీలపై ఆయన బీజేపీ తరఫున గూఢచర్యం చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఏఎంఎస్‌ను జేడీయూలో విలీనం చేయడానికి ఇష్టపడటం లేదు కాబట్టి ఆ పార్టీ ఇకపై మహాకూటమిలో భాగంగా ఉండబోదని చెప్పారు. ఏప్రిల్-మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే తనకు నష్టం జరగవచ్చునని బీజేపీ భయపడుతోందన్నారు. అందుకే ముందస్తు ఎన్నికలు రావచ్చునని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.బిహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహాకూటమి పార్టీలపై మాజీ ముఖ్యమంత్రి మాంఝీ బీజేపీ తరపున గూఢచర్యం చేస్తున్నారని ఆరోపించారు. హెచ్ఏఎంఎస్‌ను జేడీయూలో విలీనం చేయడానికి ఇష్టపడటం లేదు కాబట్టి ఆ పార్టీ ఇకపై మహాకూటమిలో భాగంగా ఉండబోదని చెప్పారు. ఈ నెల 23న జరిగే ప్రతిపక్షాల సమావేశంలో పాల్గొనాలని మాంఝీ కోరుకున్నారని, అయితే ఆయన ఈ సమావేశం వివరాలను బీజేపీకి చెప్పేస్తారనే భయం వల్ల ఆయనను ఆహ్వానించలేదన్నారు. మాంఝీ స్పందిస్తూ, మహా కూటమి నుంచి బయటపడటం వల్ల తమకు గొప్ప విముక్తి లభించినట్లయిందన్నారు. తమ పార్టీ త్వరలోనే తదుపరి కార్యాచరణను నిర్ణయి స్తుందన్నారు. మాంఝీ కుమారుడు సంతోష్ సుమన్ ఇటీవలే నితీశ్ మంత్రివర్గం నుంచి వైదొలగిన సంగతి తెలిసిందే. జేడీయూలో హెచ్ఏఎంఎస్ విలీనమవాలనే ప్రతిపాదన రావడంతో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

## తీన్మార్ మల్లన్న ఛత్తీస్గఢ్ పర్యటనను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

- తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు





ములుగు, జూన్ 17 (తీన్మార్ న్యూస్):

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఐ.టి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఈ మధ్య కాలంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అందుకుంటూ అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది. కానీ ప్రక్కనే ఉన్న ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో పూర్తిగా విఫలమైంది అని చేసిన ఆరోపణలను స్వీకరించినా ప్రజా గొంతుక, క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న, టీమ్ ఈ నెల 14, 15న ఛలో ఛత్తీస్గఢ్ కు పిలుపునిచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి పది జిల్లాల్లో పది బస్సులను ఏర్పాటు చేసి 500 మంది రైతులను తీసుకొని బయలుదేరి ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం రైతులకు ఏవిధమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందో స్వయంగా అక్కడి రైతులతో మాట్లాడుతూ వారి వ్యవసాయ క్షేత్రంలో వారు ఉత్పత్తి చేస్తున్న విధానాన్ని చూసి తెలంగాణ రైతులు అవాక్కయినారు. తెలంగాణలో కన్న ఇక్కడె రైతుల పరిస్థితి 100 శాతం మెరుగు ఉందని చెప్పకనే చెప్పారు. తర్వాత ఛత్తీస్గఢ్ రైతులు, తెలంగాణ రైతులు ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు రైతాంగానికి చెపట్టే అభివృద్ధి పై చర్చించుకొని ఛత్తీస్గఢ్ ప్రభుత్వ'మే మెరుగైంది అని తెలంగాణ రైతులు కీర్తించారు. అలాగే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న నేతృత్వంలో, రాష్ట్ర అధ్యక్షుడు రజినీ కుమార్ ఆధ్వర్యంలో ఛత్తీస్గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసానికి స్వయంగా తెలంగాణ రైతులను తీసుకువెళ్ళి ముఖ్యమంత్రి భూపేష్ భఘేల్'జీ తో మాట ముచ్చట నిర్వహించి ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నేరుగా సీఎం భూపేష్ భఘేల్ వివరించారు.

సీఎం మాటలకు, తెలంగాణ రైతులు ఫిదా..

ఛత్తీస్గఢ్ ప్రభుత్వం రైతులకు ఏవిధమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందుకుంటుందో, తెలంగాణలో కూడా ఇలాంటి విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతులు ఇక్కడి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ రెండు రోజుల ఛత్తీస్గఢ్ పర్యటనను విజయవంతం చేసిన తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శులకు, టీమ్ సభ్యులకు, రైతులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు

- ఎవరూ ఆందోళన చెందవద్దన్న కెటిఆర్

వరంగల్,జూన్17(తీన్మార్ న్యూస్) :

రాష్ట్రంలోఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇల్లస్థలాలు ఇస్తామని మంత్రి కెటిఆర్ పునరుద్ఘాటించారు. ఎవరూ ఇళ్ళ స్థలాల కోసం ఆందోళన చెందొద్దని, అర్హులైన అందరికీ ఇండ్ల స్థలాలు వస్తాయని కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు. హైదరాబాద్ జర్నలిస్ట్‌ల ఇండ్ల స్థలాలపై కూడా మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణతో మాట్లాడానని, జేఎన్‌జే సొసైటీతో సహా ప్రతి జర్నలిస్ట్‌కు ఇండ్లు అందించే విషయమై త్వరలోనే చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించిన మంత్రి కేటీఆర్‌ను టీయూడబ్ల్యూజే 143 నేతలు ఇండ్ల స్థలాలు, జర్నలిస్ట్ సమస్యలపై కలిశారు.వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని కేటీఆర్ అధికారులను ఆదేశించారు. ఇక్కడ జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ భూములు ఎక్కడ కేటాయించారో వాటి భూమి ధర చెల్లింపునకు ఖాతా నంబరు వెంటనే ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లాలో రెండు జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలు ఉండగా, అధికారులు గతంలోనే వాటికి భూములను కేటాయించారు. అయితే ఇందుకు సంబంధించి భూమి ధర చెల్లింపునకు ఖాతా నంబర్ ఇస్తే తాము డబ్బులు చెల్లిస్తామని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే హౌసింగ్ సొసైటీల్లో లేని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయమై టీయూడబ్ల్యూజే 143 నేతలు లెనిన్, కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, మెండు రవీందర్, చిలుముల సుధాకర్, వెంకన్న, రాజేందర్రప్రసాద్ తదితరులు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి రెండు హౌసింగ్ సొసైటీల్లోని సభ్యులు పోగా, మిగిలిన సభ్యుల జాబితాను రూపొందించాలని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు కేటీఆర్ సూచించారు. జాబితా ÷నైల్ అయితే వారికి కూడా ఇళ్ల స్థలాల కోసం భూమి కేటాయించాలని మంత్రి కేటీఆర్ అక్కడే ఉన్న కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రితో భేటీ అయిన వారిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రీన్ అవార్డులు అందుకున్న అరవింద్ కుమార్

హైదరాబాద్,జూన్17(తీన్మార్ న్యూస్) :

రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ లండన్‌లో గ్రీన్ యాపిల్ అవార్డులను అందుకున్నారు. మొజాంజాహీ మార్కెట్, సచివాలయం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్, యాదగిరిగుట్ట దేవాలయానికి గ్రీన్ యాపిల్ అవార్డులు వచ్చాయి. ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్డింగ్స్ క్యాటగిరీలో ఈ అవార్డులు లభించాయి.

# 2047 నాటికి భారత్ నంబర్ వన్

- ప్రపంచం నలు మూలలా భారత్ టెక్కీలు
- జీఎఫ్ఎస్టీ సదస్సులో చంద్రబాబు

హైదరాబాద్,జూన్17(తీన్మార్ న్యూస్) :

ప్రపంచ దేశాల్లో 2047 నాటికి ఇండియన్స్ నెంబర్‌వన్‌గా ఉంటారని టీడీపీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరా బాద్‌లో డీప్ టెక్నాలజీస్ అంశంపై జీఎఫ్ఎస్టీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎఫ్ఎస్టీ చైర్మన్ హోదాలో చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీని అందిపుచ్చుకుంటే అన్నీ సాధ్యమేనని చెప్పారు. ఐటీతో ప్రపంచమంతా భారతీయులు విస్తరించారని తెలిపారు. 2047 నాటికి భారత్ నెంబర్‌వన్‌గా అవతరించనున్నదని పేర్కొన్నారు. తెలుగు ప్రజలు టార్చ్ బేరర్‌గా నిలుస్తారని చంద్రబాబు చెప్పారు. జీఎఫ్ఎస్టీ ముఖ్య ఉద్దేశం ప్రపంచంలోనే భారత్ నెంబర్‌వన్ ఆర్థిక వ్యవస్థగా మారడానికి తీసుకురావాల్సిన విధానాలు, టెక్నాలజీపై ఈ సదస్సులో చర్చించారు. పాలసీల రూపకల్పన, రీసెర్చ్, నాలెడ్జ్ షేరింగ్ అంశాలపై జీఎఫ్ఎస్టీ పనిచేస్తోంది. జీఎఫ్ఎస్టీ ఎలాంటి లాభాపేక్ష లేని సంస్థగా పనిచేస్తోంది. ఇది మూడేళ్ల కిందట ఏర్పాటైంది. ఆ సంస్థలో ఆర్థిక నిపుణులు, పర్యావరణ వేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన అధికారులు, మీడియా రంగానికి చెందిన ప్రముఖులున్నారు. శనివారం జరిగిన సదస్సుకు జీఎఫ్ఎస్టీ చైర్మన్ హోదాలో చంద్రబాబు హాజరు కావడం విశేషం.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన విసి

- తెలంగాణ వర్సిటీ విసి ఇంట్లో 8 గంటలపాటు సోదాలు
- పలు కీలక పత్రాలు స్వాధీనం... అనంతరం అరెస్ట్

హైదరాబాద్,జూన్17(తీన్మార్ న్యూస్) :

నిజామబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీవైస్ చాన్స్‌లర్ దాచేపల్లి రవీందర్ గుప్తా ను ఏసీబీ అధికారులు శనివారం సాయంత్రం అరెస్టు చేశారు. తార్నాకలోని ఆయన నివాసంలో దాదాపు 8 గంటల పాటు సోదాలు నిర్వహించిన అనంతరం రవీందర్ గుప్తాను అరెస్టు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు ప్రకటించారు. రవీందర్ గుప్తాను ఏసీబీ అధికారులు ఆస్పత్రికి తరలించారు. తరవాత ప్రత్యేక ఏసీబీ కోర్టులో రవీందర్ గుప్తాను అధికారులు హాజరు పరచనున్నారు.నిజామాబాద్ జిల్లా పరిధిలోని భీమ్‌గల్‌లో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు రూ.50 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు వీసీ రవీందర్ గుప్తా రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. హైదరాబాద్‌లోని తార్నాకలో ఉన్న తన నివాసంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిజామాబాద్ జిల్లాలోని భీమ్‌గల్‌లో పరీక్షా కేంద్రం ఏర్పాటుకు రవీందర్ గుప్తా లంచండ డిమాండ్ చేశారు. దీంతో ఆయన అడిగిన మొత్తాన్ని నిర్వహాకులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గతకొన్ని రోజులుగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే. వర్సిటీ రిజిస్ట్రార్ నియామకం విషయంలో పాలకమండలితో వీసీకి తలపడిన విషయం తెలిసిందే. అయితే వర్సిటీలో పరిస్థితులు రోజురోజుకూ ప్రతికూలంగా మారుతుండటంతో వీసీ వెనక్కి తగ్గారు. రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ యాదగిరిని నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. అయితే తాజాగా వీసీ రవీందర్ గుప్తా లంచం తీసుకుంటూ ఏసీబీకీ పట్టుబడటం గమనార్హం. వీసీ ఏసీబీ అధికారులకు పట్టుబడిన తర్వాత విద్యార్థులు తెలంగాణ యూనివర్సిటీలో సంబురాలు నిర్వహించారు. వీసీ రవీందర్ గుప్తా నివాసంలో సుమారు 8 గంటలపాటు ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీసీ బ్యాంక్ అకౌంట్లు ఇతర పత్రాలను తనిఖీ చేశారు. గత వారమే ఆయనపైన ఆరోపణలు రావడంతో ఏసీబీ టీమ్ నేరుగా యూనివర్శిటీకి వెళ్ళి ఆయన ఛాంబర్‌లో సోదాలు నిర్వహించింది. ఆ తనిఖీల్లో ఏ వివరాలు దొరికాయన్నది గోప్యంగానే ఉంచారు. ఈ క్రమంలో శనివారం ఉదయం హైదరాబాద్ నివాసంలో వీసీ లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్‌గా దొరికారు. నియామకాల విషయంలో అవతవకలకు పాల్పడ్డారని, నిధుల దుర్వినియోగం కూడా జరిగిందనేది ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. అయితే రవీందర్ గుప్తా ఏసీబీ ట్రాప్‌కు చిక్కడంతో ఆయన హయాంలో వర్శిటీలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలు వెలుగులోకి వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో అభివృద్ధికి 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు

- వివిధ కార్యక్రమాల ద్వారా ఖర్చు చేసిన మొత్తం వెల్లడి
- రిపోర్టు టే పీపుల్ పేరిట కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ

హైదరాబాద్,జూన్17(తీన్మార్ న్యూస్) :

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణలో 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు చేసిందని తన రిపోర్టు ద్వారా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. 2017లో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచీ కేంద్రం తెలంగాణకు రూ. 8,379 కోట్లు ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తొమ్మిదేళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై బాగ్ లింగంపల్లిలో కిషన్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఎటువంటి సాయం అందడం లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు ప్రకటనలు చేస్తూండటంపై తెలంగాణ బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఈ ఆరోపణల్ని ఖండిచేందుకు ప్రజల ముందు.. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను బయట పెట్టారు. 'రిపోర్టు టూ పీపుల్' పేరుతో తెలంగాణ ప్రజల ముందు ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా, ఏజెన్సీల ద్వారా ఎంత అప్పులు ఇచ్చామో ప్రజల ముందు పెడుతున్నట్లు చెప్పారు. గతంతో పోలిస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే పన్నుల శాతం పెరిగిందని కిషన్ రెడ్డి తన రిపోర్టులో తెలిపారు. రాష్ట్రాలకు సంపూర్ణ సహకారంలో భాగంగా తెలంగాణకు కేంద్రం రూ. 1.78 లక్షల కోట్లు ఇచ్చిందని చెప్పారు. రోడ్ల కోసం రూ.1.08 లక్షల కోట్లు, రైల్వేల కోసం రూ. 32,823 కోట్లు కేటాయించిందని చెప్పారు. 2020 నుంచి 2022 కరోనా కాలంలో ఇచ్చిన రూ.6,950 కోట్ల రుణాన్ని కూడా కేంద్రమే తీరుస్తుదన్నారు. జీఎస్టీ పరిహారం కింద మొత్తం 15 వేల 329 కోట్ల రూపాయలు ఇచ్చింది. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు రూ. 9.26 లక్షల కోట్లు వ్యక్తి గత ఋణాలు కేంద్రం ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్, లక్ష్మణ్, డీకే అరుణ, గరికపాటి మోహనరావు, వివేక్, మర్రి శశిధర్ రెడ్డి, పొంగులేటి ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ వచ్చారు. 2020 నుంచి 2022 కరోనా కాలంలో కూడా ఇచ్చిన రూ.6,950 కోట్ల రుణాన్ని కూడా కేంద్రమే భరించింది. జీఎస్టీ పరిహారం కింద మొత్తం 15 వేల 329 కోట్ల రూపాయలు ఇచ్చింది. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు రూ. 9.26 లక్షల కోట్లు వ్యక్తి గత ఋణాలు కేంద్రం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణలో 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు చేసింది. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మీద కేంద్రం కేటాయించిన నిధులు రూ.1.35 లక్షల కోట్లు. పార్లమెంట్ నియోజకవర్గాల అభివృద్ధి నిధులు కింద రూ.983 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పినకు కేంద్రం రూ. 2250 కోట్లు ఇచ్చింది. రాష్ట్రాల పన్నుల వాటా పంపిణీని 32 శాతం నుంచి 42 శాతానికి పెంచిందని కిషన్‌రెడ్డి తెలిపారు. బస్తీ దవాఖానాల కోసం తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.902 కోట్లు. 2014 నుంచి పన్నుల వాటా రూపంలో తెలంగాణకు అందిన మొత్తం రూ.1.60 లక్షల కోట్లు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్రం.. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.6,438 కోట్లు. కరోనా టైంలో అత్యవసర ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్యాకేజీ కింద తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.685 కోట్లు. తెలంగాణలో 7.8 కోట్ల కరోనా డోస్‌లు ఉచితంగా కేంద్రం ఇచ్చింది. ఇందుకోసం తెలంగాణకు కేంద్రం ఖర్చు చేసిన నిధులు రూ.1800 కోట్లని కిషన్‌రెడ్డి వివరించి చెప్పారు.తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మీద కేంద్రం కేటాయించిన నిధులు రూ.1.35 లక్షల కోట్లు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పినకు కేంద్రం రూ. 2250 కోట్లు ఇచ్చిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న 18 వందేభారత్ రైళ్లలో రెండు తెలంగాణలో నడుస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అనేక రైల్వే స్టేషన్ల అబివృద్ధి చేస్తున్నామని చెప్పారు. భూ సేకరణ కారణంగా వరంగల్, కొత్తగూడెం విమానాశ్రయాల ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో 11 సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులను కేంద్రం మంజూరు చేసిందని చెప్పారు. రోడ్ల నిర్మాణంలో గుజరాత్ కంటే తెలంగాణకే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వని కారణంగా ఎంఎంటీఎస్ రెండవ దశ చాలా రోజులు ఆలస్యమైందని చెప్పారు. చివరకు కేంద్ర ప్రభుత్వం మొత్తం ఖర్చు భరించనుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కొంత భూమి ఇవ్వాల్సి ఉందని తెలిపారు.

# నల్లబంగారం...తెల్ల బంగారం రెండూ మనవే

- వరంగల్ పత్తికి అంతర్జాతీయ డిమాండ్
- పరకాలలో టెక్స్‌టైల్ పార్క్‌తో మారనున్న దశ
- ఇక్కడి పరిశ్రమలో 99శాతం స్థానికులకే ఉద్యోగాలు
- వస్త్ర పరిశ్రమకు శంకుస్థాపనలో మంత్రి కెటిఆర్

వరంగల్,జూన్17(తీన్మార్ న్యూస్) :

నల్లబంగారంతోపాటు తెల్ల బంగారం కూడా మన దగ్గర ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. మన రాష్ట్రంలో పండే పత్తి దేశంలోనే నాణ్యమైనదని చెప్పారు. నైపుణ్యం కలిగిన కార్మికులు మన దగ్గర ఉన్నారని తెలిపారు. దేశంలో అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కు కాకతీయ టెక్స్‌టైల్ పార్కని చెప్పారు. వరంగల్‌కు మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. వరంగల్‌లోని శాయంపేటలో ఉన్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో యంగ్ వన్ కంపెనీ వస్త్ర పరిశ్రమకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసే కంపెనీల్లో 99 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కుతాయన్నారు. యంగ్‌వన్ కంపెనీతో వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. దేశంలో వ్యవసాయం, టెక్స్‌టైల్ రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువని వెల్లడించారు. వరంగల్ జిల్లాలో నంబర్ వన్ పత్తి పండుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో టెక్స్‌టైల్ పార్కు ఉండబోతున్నదని చెప్పారు. జిల్లాకు మరిన్ని పరిశ్రమలు తెస్తామన్నారు. ఇప్పటికే గణెళిశా కంపెనీ రూ.600 కోట్లు పెట్టుబడి పెట్టిందన్నారు. కంపెనీలో వెయ్యి మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. యంగ్ వన్ కంపెనీ మొత్తం 11 పరిశ్రమలు ఏర్పాటు చేస్తుందని చెప్పారు. దీనిద్వారా వేల ఉద్యోగావకాశాలు కలుగుతాయన్నారు. ఇక్కడ నిర్మించే పరిశ్రమల్లో 99 శాతం ఉద్యోగాలు స్థానికులకే వస్తాయన్నారు. వరంగల్ జిల్లాలో వచ్చే మూడు కంపెనీల వల్ల 33 వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ పరకాలగా మారుతుందని చెప్పారు. వరంగల్‌లో తయారయ్యే దుస్తులు విదేశాలకు ఎగుమతి అవుతాయన్నారు.పీఎం మిత్ర పథకానికి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మోడల్‌గా మారిందని కేటీఆర్ చెప్పారు. సీఎం కేసీఆర్ ఆలోచనలు కేంద్రానికి మార్గదర్శకం అయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. దేశంలోని మున్సిపల్, పంచాయతీ అవార్డుల్లో 30 శాతం మనవేనని చెప్పారు. 3 శాతం జనాభా ఉన్న రాష్ట్రానికి 33 శాతం అవార్డులు వస్తున్నాయన్నారు. భివృద్ధి, సంక్షేమంలో దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారుతున్నదని చెప్పారు. ఐదేండ్లు మీ కోసం కష్టపడ్డామని, ఇప్పుడు మీరు మాకు అండగా ఉండాలన్నారు. పరకాలలో ధర్మారెడ్డిపై పోటీచేయాలంటే ప్రతిపక్షాలు భయపడుతున్నాయని, నియోజకవర్గాలు మార్చుకుని మరీ వేరేచోటకు వెళ్లిపోతున్నారని చెప్పారు. కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నాని వెల్లడించారు. నవంబర్, డిసెంబర్?లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని స్పష్టం చేశారు. అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని యంగ్ వన్ కంపెనీ చైర్మన్ చాంగ్ జాయ్ బొక్ అన్నారు. వరంగల్‌లో వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. యంగ్ వన్ కంపెనీ లక్ష్యం నెరవేరాలని కోరుకుంటున్నామని తెలిపారు. కొంతమంది మూర్ఖులు టెక్స్‌టైల్ పార్కుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ మెగా టెక్స్‌లై పార్కు ప్రపంచంలోనే నంబర్ వన్ కంపెనీ అవుతుందన్నారు. వరంగల్ ప్రజల రుణం తీర్చుకుంటామని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిక్కింలో కుంభవృష్టి వరదల్లో చిక్కుకున్న పర్యాటకులు

గ్యాంగ్‌టక్,జూన్17(తీన్మార్ న్యూస్) :

సిక్కింలో కుంభవృష్టిగా వర్షం కురిసింది. దీంతో ఆకస్మిక వరదలు పోటెత్తడంతో 2 వేలకుపైగా పర్యాటకులు చిక్కుకుపోయారు. వారిలో దేశీయ పర్యటకులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గురువారం నుంచి ఉత్తర సిక్కింలోని మంగాన్ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. దీంతో పెంగాంగ్ సప్లయ్ ఖోలా వద్ద మంగాన్ జిల్లా కేంద్రం నుంచి చుంగ్‌థాంగ్ వెళ్లే రోడ్డును వరద ముంచెత్తింది. దీనివల్ల రోడ్డు కోతకు గురవడంతో లెచెన్, లచుంగ్ ప్రాంతాల్లో ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకులు అక్కడి హోటళ్లలోనే చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. వారిలో 1975 మంది దేశీయ పర్యాటకులుగా, 36 మంది విదేశీయులు ఉన్నారని వెల్లడించారు. విదేశీయుల్లో 23 మంది బంగ్లాదేశీయులు, మరో పది మంది అమెరికా, ముగ్గురు సింగపూర్‌కు చెందినవారని చెప్పారు. అదేవిధంగా 345 కార్లు, 11 బైకులు బురుదలో కూరుకుపోయాయన్నారు. వరదలు ఆగిన తర్వాత రోడ్డుకు మరమ్మతులు చేస్తామని వెల్లడించారు

# మణిపూర్‌లో చల్లారని ఆగ్రహజ్వాల

- విధ్వంసానికి దిగిన నిరసనకారులు
- తెల్లవారు జాము వరకు కాల్పుల మోత

ఇంఫాల్,జూన్17(తీన్మార్ న్యూస్) :

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో పరిస్థితులు రోజురోజుకూ మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. గత కొన్ని రోజులుగా రెండు తెగల మధ్య చెలరేగిన ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ హింసకు ఇప్పడప్పుడే తెరపడేలా కనిపించడం లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజురోజుకీ మరింత క్షీణిస్తున్నాయి. తాజాగా శుక్రవారం రాత్రి రాష్ట్రంలో మరోసారి హింస చెలరేగింది. క్వక్తా కాంగ్వై ప్రాంతాల్లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. తాజా ఘర్షణలతో శనివారం తెల్లవారుజామున వరకు కాల్పుల ఘటనలు చోటు చేసుకున్నాయి. నిరసనకారులు భారీ సంఖ్యలో గుంపుగా తరలివచ్చి విధ్వంసానికి యత్నించడం వంటి పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ఆర్మీ, పోలీసు అధికారులు తెలిపారు. స్థానికంగా ఉన్న అడ్వాన్స్ హాస్పిటల్ సమీపంలోని ప్యాలెస్ కాంపౌండ్ వద్ద ఓ అల్లరి మూక నిప్పంటిచడానికి ప్రయత్నించిందని.. ఆ మూకలో దాదాపుగా వెయ్యిమంది వరకు ఉన్నారని అధికారులు తెలిపారు. బాష్పవాయువు, రబ్బర్ బు÷-లలెట్లను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఇద్దరు పౌరులు గాయపడినట్లు చెప్పారు. మణిపూర్ యూనివర్సిటీ సమీపంలో కూడా కొందరు గుంపుగా ఏర్పడి విధ్వంసానికి యత్నించినట్లు తెలిపారు. మరోవైపు సుమారు 300 నుంచి 400 మంది గుంపుగా వచ్చి ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని ఇరింగ్బామ్ పోలీస్ స్టేషన్ లో ఉన్న ఆయుధాలను లూటీ చేసేందుకు విఫలయత్నం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆర్మీ, అస్సాం రైఫిల్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, రాష్ట్ర పోలీసు యంత్రాంగం సంయుక్తంగా ఈ దాడుల్ని భగ్నం చేసినట్లు వెల్లడించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో అర్ధరాత్రి వరకు ఎ÷-లాగ్ మార్చ్ చేపట్టినట్లు తెలిపారు. మరోవైపు ఆందోళన కారులు స్థానికంగా ఉన్న బీజేపీ నేతల ఇళ్లపై దాడులకు పాల్పడుతున్నారు. రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రులు సహా, స్థానిక ఎమ్మెల్యేలు, పలువురు బీజేపీ నేతల ఇళ్లపై పెట్రో బాంబులతో దాడి చేసి ధ్వంసం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం (బుధవారం రాత్రి) ఆ రాష్ట్రంలోని ఏకైక మహిళా మంత్రి ఇంటికి ఆందోళన కారులు నిప్పు పెట్టిన విషయం తెలిసిందే. గురువారం రాత్రి కూడా ఆందోళన కారులు చెలరేగిపోయారు. ఇంఫాల్‌లోని కేంద్ర విదేశాంగ సహాయ మంత్రి ఆర్కే రాజన్ సింగ్ ఇంటిపైకి గురువారం రాత్రి అల్లరి మూక బాంబు దాడికి పాల్పడింది. భద్రతా సిబ్బంది, అగ్నిమాపక శాఖ సకాలంలో మంటలను ఆపడంతో పెద్ద నష్టం తప్పింది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ఇంఫాల్ వెస్ట్ లోని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు శారదా దేవి నివాసం వద్ద ఆందోళన కారులు విధ్వంసానికి యత్నించారు. సైన్యం, పోలీసు యంత్రాంగం వారిని అడ్డుకుంది. మణిపూర్‌లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత నెలలో మైతీ సామాజిక వర్గానికి ఎస్టీ హోదా ప్రకటించింది. అయితే నాగా, కుకీ సామాజిక వర్గాలకు చెందిన వారు ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో మే 3న మైతీ, కుకీ వర్గాల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. నాటి నుంచి గత నెలకుపైగా కొనసాగుతున్న అల్లర్లు, హింసాత్మక సంఘటనల్లో సుమారు 120 మందికిపైగా పౌరులు మరణించారు. 350 మందికి పైగా గాయపడ్డారు. 50 వేల మందికిపైగా ప్రజలు నిరాశ్రయలయ్యారు.

# ఫేక్ వార్తను పోస్ట్ చేసిన బిజెపి నేత అరెస్ట్

చెన్నై,జూన్17(తీన్మార్ న్యూస్) :

తమిళనాడుకు చెందిన బీజేపీ నేత సూర్యను అరెస్టు చేశారు. సోషల్ మీడియాలో అతను నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నాడు. తమిళనాడు బీజేపీ ప్రధాన కార్యదర్శిగా సూర్య కొనసాగుతున్నాడు. మధురైలో శానిటేషన్ వర్కర్ మరణంపై తన ట్వీట్‌లో ఫేక్ వార్తను ఆయన పోస్టు చేశారు. పారిశుధ్య కార్మికుడి మృతి పట్ల ఎంపీ వెంకటేశన్ మౌనంగా ఉన్నారంటూ కూడా తన ట్వీట్‌లో బీజేపీ నేత విమర్శలు చేశారు. తమ నేతను అరెస్టు చేయడాన్ని బీజేపీ పార్టీ ఖండించింది. భావ స్వేచ్ఛను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఆరోపించారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా ఆ అరెస్టును ఖండించారు.

# గుజరాత్‌లో హింసాకాండ: ఒకరు మృతి

జునాగడ్,జూన్17(తీన్మార్ న్యూస్) :

గుజరాత్‌లోని జునాగడ్‌లో జరిగిన తాజా హింసాత్మక ఘటనలో ఓ వ్యక్తి మరణించాడు. రాళ్లు రువ్విన ఘటనలో ఓ కొందరు పోలీసులు గాయపడ్డారు. అక్రమ రీతిలో నిర్మించిన మసీదును తొలగించేందుకు యాంటీ ఎంక్రోచ్మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఆ సమయంలో ఘర్షణలు తలెత్తాయి. నిరసన చేపడుతున్న స్థానికులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. గుంపును చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్‌కు దిగారు. నగరంలోని మేజెవాడి గేటు వద్ద నిర్మించిన మసీదుకు వారం క్రితమే జునాగడ్ మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చినట్లు ఎస్పీ రవి తేజ తెలిపారు. ఆ నిర్మాణానికి సంబంధించిన డాక్యుమెంట్లను అయిదు రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు.

# బీఆర్ఎస్ నేతలపై కావాలనే ఐటీ దాడులు

- సోదాల్లో ఎక్కడా అక్రమాల గుర్తించేదు
- ఐటి అధికారులకు పూర్తిగా సహకరించాం
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

హైదరాబాద్,జూన్17(తీన్మార్ న్యూస్) :

బీఆర్ఎస్ నేతలపై కావాలనే ఐటీ దాడులు చేస్తున్నారని ఆ పార్టీ భువనగగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సోదాలు చేపట్టిన ఐటీ అధికారులకు అన్ని రకాలుగా సహకరించామన్నారు. వాళ్ళు వచ్చిన గంటన్నరలోపే పూర్తి వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. అయినా మూడురోజులు ఏదో సాధించాలని కాలయాపన చేశారని విమర్శించారు. నోటీసులు ఇచ్చి వెళ్లారని... మళ్ళీ అవసరమైతే రావాలని చెప్పారని అన్నారు. రియల్ ఎస్టేట్, డెవలపింగ్ తప్ప ఏ వ్యాపారాలు తనకు లేవన్నారు. బ్యాంక్ లాకర్లు తెరిచారన్నారు. తనపై మీడియాలో వచ్చేవి అబద్దాలని... తాను కొన్న ఆస్తులపై వివరాలు తీసుకున్నారని తెలిపారు. ఏదో ఊహించుకుని ఐటీ అధికారులు వచ్చారు... కానీ ఏమీ దొరకలేదన్నారు. ఐటీ అధికారులకు తమ సీఏ పూర్తి వివరాలు ఇచ్చారన్నారు. మంగళవారం రోజు రమ్మని నోటీసుల్లో తెలిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గత మూడు రోజులుగా నాపై కుట్ర పూరితంగానే ఐటీ జరుగుతున్నాయి. నాపై వచ్చిన ఆరోపణలు నిజం కాదు. ఐటీ సోదాలు జరిగిన మొదటి రోజే ఒక గంటన్నరలోనే పూర్తి అయ్యాయి. నాపై కక్ష్య సాధింపు చర్యలలో భాగంగా ఈ ఐటీ దాడులు. 1998 నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాను.. నాకు ఎలాంటి మైనింగ్ వ్యాపారాలు లేవు. ఐటీ అధికారులకు వారికి అనుకూలమైన సమాచారం రాకపోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగారు. విచారణలో భాగంగా ఎప్పుడు పిలుచినా వెళ్ళడానికి సిద్ధం. నాకోసం మూడు రోజులుగా ఉన్న కార్యకర్తలకు, నాయకులకు అందరికి ధన్యవాదాలు అని పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. కాగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. గత మూడు రోజులుగా ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డికి సంబంధించిన కంపెనీలు వాటికి సంబంధించిన ఆడిటర్లు వారి ఆర్థిక లావాదేవీలపై ఐటీ దృష్టి పెట్టింది. సోదాల్లో కీలక మైనా సమాచారాన్ని అధికారులు సేకరించారు. ఎమ్మెల్యేకు కంపెనీలు, వ్యాపార వ్యవహా రాలు, వారు చెల్లిస్తోన్న పన్నులుకు మధ్య భారీ వ్యత్యాసాన్ని ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. పైళ్ల శేఖర్ భార్య వనితా రెడ్డికి చెందిన తీర్థా గ్రూప్ సంస్థ, వైష్ణవి వ్యాపార సంస్థలకు సంబంధించిన లావాదేవీలను కూడా ఐటీ శాఖ పరిశీలించినట్లు తెలుస్తోంది. తీర్థా గ్రూప్‌కు డైరెక్టర్‌గా ఉన్న వనితా రెడ్డి బంధువుల ఇళ్లలో కూడా సోదాలు జరిపి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలకు సంబంధించి హైదరాబాద్, బెంగళూరులో సాగించిన వెంచర్లు, విల్లాల అమ్మకాల్లో నగదు లావాదేవీలను గుర్తించినట్టు సమాచారం. ఇద్దరు ఎమ్మెల్యేలు వారి కుటుబ సభ్యుల పేర్లతో ఉన్న బ్యాంకు లాకర్లను ఐటీ అధికారులు గుర్తించారు. కీలక డాక్యుమెంట్లు, విలువైన ఆభరణాలను ఐటీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు ప్రణాళికను సిద్ధం చేయండి: సిఎస్





విజయవాడ, జూన్17 (తీన్మార్ న్యూస్) :

వచ్చే అక్టోబరు 2వ తేదీ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి నాడు ప్రారంభించ ప్రతిపాదించిన 'ఆడుదాం ఆంధ్ర' పేరిట నిర్వహించనున్న క్రీడా సంబరాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలు,2023-2028 క్రీడా పాలసీపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రాష్ట్ర క్రీడల శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామ,వార్డు సచివాలయాల స్థాయి నుండి మండల,అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా,రాష్ట్ర స్థాయి వరకూ ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని సిఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఇందుకు గాను గ్రామ,మండల స్థాయిల్లో అనువైన క్రీడా ప్రాంగణాలు,మైదానాలను గుర్తించి వాటిని వివిధ క్రీడల నిర్వహణకు వీలుగా అన్ని విధాలా తీర్చిదిద్దాలని ఆదేశించారు.అంతే గాక ఈక్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు వీలుగా గ్రామ స్థాయి నుండి ప్రజలు ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా ప్రోత్సాహించాలని సూచించారు.ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్,బాడ్మింటన్, వాలీబాల్,కోకో,కబడ్డి వంటి క్రీడలతో పాటు ఇతర సాంప్రదాయ క్రీడలను కూడా నిర్వహించేలా కార్యాచరణను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అదే విధంగా 2023-2028 రాష్ట్ర క్రీడా విధానం గురించి కూడా సిఎస్ అధికారులతో సమీక్షించారు.వివిధ క్రీడా కారులను ప్రోత్సహించేందుకు అదే విధంగా స్పోర్ట్స్ అథారిటీ ద్వారా వివిధ క్రీడా పరమైన మౌలిక సదుపాయాలను మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక గ్రామ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యేలా మరీ ముఖ్యంగా ప్రతిభ గల క్రీడా కారులను ప్రోత్సాహించే విధంగా నూతన క్రీడా పాలసీ ఉండేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో రాష్ట్ర క్రీడలు,యువజన సర్వీసులు శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ మోహన్,రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్,సియం కార్యదర్శి ఆర్.ముత్యాల రాజు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ విసి అండ్ ఎండి కె.హర్షవర్ధన్ తదితరులు పాల్గొనగా, వీడియో లింక్ ద్వారా ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు,కెఎస్.భరత్ తదితరులు పాల్గొన్నారు.

## యాషెస్ సీరిస్

- గోల్డెన్ డక్ అయిన లబూషేన్

మెల్‌బోర్న్, జూన్17 (తీన్మార్ న్యూస్) :

టెస్టు క్రికెట్‌లో వరల్డ్ నంబర్ 1 ఆటగాడు మార్నస్ లబూషేన్ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. క్రీజులో పాతుకుపోయి పరుగలు వరద పారించడంలో ఈ ఆస్ట్రేలియన్ బ్యాటర్ సిద్ధహస్తుడు. అలాంటిది ఈ స్టార్ ప్లేయర్ యాషెస్ సిరీస్‌లో ఊహించని రికార్డు సాధించాడు. తొలి టెస్టులో గోల్డ్‌ను డక్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చి ఎదుర్కొన్న తొలి బంతికే ఔటయ్యాడు. ఐదేళ్ల తన టెస్టు కెరీర్‌లో లబూషేన్ గో÷-డలెన్ డక్‌గా పెవిలియన్ చేరడం ఇదే మొదటిసారి. 2018లో పాకిస్థాన్‌పై లబూషేన్ టెస్టుల్లో ఆరంగేట్రం చేశాడు. రెండో రోజు తొలి సెషన్‌లో స్టువార్ట్ బ్రాడ్ ఆసీస్‌కు షాకిచ్చాడు. డేవిడ్ వార్నర్(9)ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత బంతికే లబూషేన్ కీపర్ బెయిర్‌స్టోకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దాంతో, ఆసీస్ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం ఉస్మాన్ ఖవాజా(36), స్టీవ్ స్మిత్(15) ఆడుతున్నారు. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 330పరుగులు వెనకబడి ఉంది. ఎడ్జ్‌బాస్టన్ యాషెస్ తొలి టెస్టులో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొదటి ఇన్నింగ్స్‌ను 393/8 వద్ద డిక్లేర్ చేశాడు. జో రూట్(118 నాటౌట్) సెంచరీ అనంతరం స్టోక్స్ అనూహ్యంగా ఇన్నింగ్స్ డిక్లేర్ చేస్తున్నట్టు ప్రకటించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 14 పరుగులు చేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో పెనర్ బెన్ డకెట్(12) తక్కువకే వెనుదిరిగినా మరో ఓపెనర్ జాక్ క్రాలే(61) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఓలీ పోప్(31), హ్యారీ బ్రూక్(31) త్వరగా పెవిలియన్ చేరారు. ఆ తర్వాత వచ్చిన జానీ బెయిర్‌స్టో(78), రూట్‌తో కలిసి ధనాధన్ ఆడాడు.

# ఆఫ్ఘనిస్థాన్‌పై అతిథ్య బంగ్లాదేశ్ రికార్డు విజయం

- 89 ఏళ్లలో అతి పెద్ద విజయాన్ని నమోదు
- ఆఫ్ఘనిస్థాన్‌పై 546 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం




ఢాకా, జూన్17 (తీన్మార్ న్యూస్) :

ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో అతిథ్య బంగ్లాదేశ్ రికార్డు విజయం సాధించింది. ఈ విజయంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో గత 89 ఏళ్లలో అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది. మొత్తంగా ఇది మూడో అతిపెద్ద విజయం. వన్‌సైడేడ్‌గా ముగిసిన ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై 546 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ ఘనవిజయం సాధించింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో చెలరేగిన నజ్ముల్ హుస్సేన్ శాంటో (146, 124) బంగ్లాదేశ్ విజయంతో కీలకపాత్ర పోషించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ధాటిగా ఆడిన శాంటో వన్డే తరహా బ్యాటింగ్‌తో దుమ్ములేపాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు.. శాంటో (175 బంతుల్లో 146 పరుగులు.. 23 ఫోర్లు, 2 సిక్సులు) సెంచరీతో చెలరేగడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 382 పరుగులు చేసింది. ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్ (76.. 9 ఫోర్లు) కూడా హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. మెహిదీ హసన్ మిరాజ్ (48), ముష్ఫియర్ రహీ(47) కూడా రాణించారు. ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లలో నిజత్ మసూద్ 5 వికెట్లతో సత్తా చాటాడు. 16 ఓవర్లు బౌలింగ్ చేసిన మసూద్ దాదాపు 5 ఎకానమీతో 79 పరుగులు ఇచ్చినప్పటికీ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటర్ల దారుణ వైఫల్యంతో ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టు బ్యాటర్లలో ఏ ఒక్కరు కనీసం 40 పరుగుల మార్కు అందుకోలేకపోయారు. బంగ్లా బౌలర్లలో ఎబాడోత్ హుస్సేన్ 4 వికెట్లు పడగొట్టాడు. దీంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 236 పరుగుల భారీ అధిక్యం లభించింది. సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ నజ్ముల్ హుస్సేన్ శాంటో ( 151 బంతుల్లో 124 పరుగులు.. 15 ఫోర్లు) సెంచరీతో దుమ్ములేపాడు. శాంటోకు తోడు మోమినుల్ హక్ (145 బంతుల్లో 121 పరుగులు.. 12 ఫోర్లు, ఒక సిక్సర్) కూడా సెంచరీతో చెలరేగాడు. వన్డే తరహాలో బ్యాటింగ్ చేసిన మోమినుల్ సెంచరీతో నాటౌట్‌గా నిలిచాడు. శాంటో, మోమినుల్ విధ్వంసంతో ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లు తేలిపోయారు. దీంతో బంగ్లాదేశ్ స్కోర్ బోర్డు 5పైగా రన్ రేటుతో పరుగులు పెట్టింది. వీరికి తోడు జాకీర్ హుస్సేన్ (71), లిటన్ దాస్ (66) హాఫ్ సెంచరీతో రాణించారు. దీంతో సెకండ్ ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 425 పరుగుల వద్ద బంగ్లాదేశ్ స్కోర్ బోర్డును డిక్లేర్ చేసింది. దీంతో ఆఫ్ఘనిస్థాన్ ముందు బంగ్లాదేశ్ జట్టు 662 పరుగుల కొండంత లక్ష్యాన్ని ఉంచింది. అయితే సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బ్యాటర్లు దారుణంగా విఫలమవడంతో ఈ భారీ లక్ష్యాన్ని చేధించేందుకు ఆఫ్ఘన్ టీం కనీసం ప్రయత్నం కూడా చేయలేదు. 115 పరుగులకే కుప్పకూలింది. దీంతో 546 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్ ఘనవిజయం సాధించింది. బంగ్లా బౌలర్లలో టస్కిన్ అహ్మద్ 4 వికెట్లు పడగొట్టాడు. కాగా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఆఫ్ఘనిస్థాన్ జట్టు కనీసం 200 మార్కు అందుకోకపోవడం గమనార్హం. రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో దుమ్ములేపిన నజ్ముల్ హుస్సేన్ శాంటోకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. కాగా టెస్ట్ క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా ఇది మూడో అతిపెద్ద విజయం. గత 89 ఏళ్లలో ఇదే అతిపెద్ద విజయం. ఈ జాబితాలో ఇంగ్లండ్ మొదటి స్థానంలో ఉంది. 1928లో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ జట్టు 675 పరుగులు తేడాతో గెలిచింది. ఆ తర్వాత ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా 562 పరుగుల తేడాతో గెలిచింది. ఇది రెండో అతిపెద్ద విజయం.




## ఫుట్‌బాల్ జెర్సీతో గిల్

న్యూఢిల్లీ, జూన్17 (తీన్మార్ న్యూస్) :

టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ప్రస్తుత ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే.. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో మాత్రం ఫ్యాన్స్‌ను గిల్ తీవ్రంగా నిరాశ పరిచాడు. ఫైనల్ తర్వాత అతను తన ఫేవరెట్ ఫుట్‌బాల్ క్లబ్‌కు వెళ్లాడు. లిగ్ 1 క్లబ్ పారిస్ సెయింట్ జర్మనీ ఆటగాళ్లను కలిశాడు. ఈ సందర్భంగా.. గిల్ పేరు, అతడి టీమిండియా జెర్సీ నంబర్ 7 ముద్రించి ఉన్న జెర్సీని క్లబ్ యాజమాన్యం అతడికి జ్ఞాపకంగా అందించారు. ఫుట్‌బాల్ జెర్సీ పట్టుకుని ఉన్న గిల్ ఫొటోను ఆ క్లబ్ తన ట్విట్టర్ ఖాతాలో పెట్టింది. ఫొటోకు.. 'నమస్తే దోస్తులు.. భారత ఫేవరెట్ క్రికెటర్, పీఎస్‌జీ క్లబ్ అభిమాని శుభ్‌మన్ గిల్ పార్క్ డెస్ ప్రిన్సెస్‌లో ఉన్నాడు' క్యాప్షన్ రాసుకొచ్చింది. ఈ ట్వీట్‌పై గిల్ స్పందించాడు. 'అందరికీ హాయ్. నేను శుభ్‌మన్ గిల్. పీఎస్‌జీ క్లబ్‌ను కలిసే అవకాశం కల్పించినందుకు అందరికీ ధన్యవాదాలు' అని ట్వీట్ చేశాడు. ఎఫ్‌ఏ కప్ ఫైనల్ మ్యాచ్ చూసిన గిల్ ఆ తర్వాత మాంచెస్టర్ సిటీ క్లబ్ ప్లేయర్స్‌ను కలిశాడు.

## ఫైనల్లో అడుగుపెట్టిన సాత్విక్ జోడీ

జకార్తా, జూన్17 (తీన్మార్ న్యూస్) :

ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 టోర్నీలో భారత స్టార్ డబుల్స్ ద్వయం సాత్విక్‌రాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టీ జోడీ అదరగొట్టింది. సంచలన ఆటతో ఫైనల్లో అడుగుపెట్టింది. సెమీ ఫైనల్లో కాంగ్ మిన్ హయుక్ - సియో సియెంగ్ జే జోడీపై సాత్విక్ - చిరాగ్ అద్భుత విజయం సాధించారు. హోరాహోరీ పోరులో17-21, 21-19, 21-18తో గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించారు. దాంతో, సూపర్ 1000 టోర్నమెంట్గ ÷నైల్‌కు చేరిన మొదటి భారత జోడీగా రికార్డు సృష్టించారు. ÷రిశిర్నీ ఆరంభం నుంచి దుమ్మురేపుతున్న సాత్విక్ - చిరాగ్ జోడీ సెమీస్‌లో టాప్ డ్స్‌కు షాకిచ్చింది. ఫజర్ అల్ఫియన్, ముహమ్మద్ రియాన్ అర్డియాంటోపై అద్భుత విజయం సాధించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ సెమీఫైనల్లో తలపడనున్నాడు. మరో భారత ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ క్వార్టర్స్‌లోనే ఇంటి దారి పట్టిన విషయం తెలిసిందే. మహిళల సింగిల్స్‌లో పతకం తెస్తుందనుకున్న పీవీ సింధు రెండో రౌండ్ దాటలేకపోయింది.



## రోహిత్‌కు రెస్ట్ ఇచ్చే ఛాన్స్

- రహానెకు కెప్టెన్సీ అవకాశం

న్యూఢిల్లీ, జూన్17 (తీన్మార్ న్యూస్) :

వచ్చే నెలలో భారత జట్టు కరీబియన్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో భారత టెస్టు లేదా పరిమిత ఓవర్ల ఫార్మాట్‌కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ దూరమయ్యే అవకాశం ఉంది. ఒకవేళ టెస్టులకు విశ్రాంతినిస్తే అతడి స్థానంలో జట్టు పగ్గాలు అజింక్యా రహానెకు అందించే ఆలోచనలో సెలెక్టర్లు ఉన్నట్టు సమాచారం. ఇటీవలి వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో భారత జట్టు చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. కెప్టెన్సీ సరిగ్గా లేకపోవడంతో పాటు బ్యాటర్‌గానూ విఫలమవడం జట్టు విజయావకాశాలపై ప్రభావం చూపింది. వచ్చే నెల 12 నుంచి వెస్టిండీస్‌తో భారత జట్టు రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. 'విండీస్ పర్యటనలో కొంతభాగమైనా కెప్టెన్ రోహిత్‌కు విశ్రాంతినివ్వాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. ఆసీ?సతో టెస్టు సిరీస్, ఐపీఎల్ ఆతర్వాత డబ్ల్యూటీసీ ఇలా అతను వరుసగా క్రికెట్ ఆడుతున్నాడు. దీంతో అలసటగా కనిపిస్తున్నాడు. ఈ కారణంగా విండీస్‌తో జరిగే టెస్టు లేదా పరిమిత ఓవర్ల సిరీస్‌లకు రెస్ట్ ఇచ్చే ఆలోచన ఉంది. అయితే రోహిత్‌తో చర్చించాకే సెలెక్టర్లు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. డబ్ల్యూటీసీ ్గ÷నైల్ ముగిశాక టీమిండియా ఆటగాళ్లకు నెల రోజులపాటు ఎలాంటి క్రికెట్ లేకుండా విశ్రాంతి దొరకడం దశాబ్ద కాలంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. దీంతో వీరంతా తిరిగి పుంజుకునేందుకు సమయం దొరికినట్టయింది. రోహిత్‌కు మాత్రం మరింత అదనపు రెస్ట్ ఇవ్వనున్నారు. మరోవైపు బలహీన విండీస్ జట్టుపై యువ ఆటగాళ్లను బరిలోకి దించి వారిని పరీక్షించే అవకాశం కూడా లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM